# ఆట పాటల పైన అలసితివేని

ఆట పాటల పైన అలసితివేని
వినవయ్య బాలుడ విశదంబుగాను
విబుధుల విప్రుల పిల్పబంచి
వినుము భాగవతంబు విజ్ఞానమొదవ
భారతరణ కథ పాటించి వినుము

భీష్ముడొనర్చిన వివిధ శౌర్యముల
అచలితబుద్ధితో ఆలింపు పుత్ర
ద్రోణుండు నెరపిన దోర్బల గరిమ
మనమునూ బట్టింపు మానిత సుతుడ
కర్ణుండు జూపిన ఘనపరాక్రమము
సూక్ష్మ బుద్ధితో జూడుమ తనయ
శల్యునియందున్న శస్త్ర చాతురిని
జాగరూకతమెయి చర్చించు కొడుక



PDF created with pdfFactory trial version www.pdffactory.com

దుర్యోధనుని మానధూర్వహ పటిమ
ఆసక్తితోడుత ఆరయు మాత్మజూడ
చాపంబు విడిచిన సవ్యసాచికిని
కృష్ణుడు చెప్పిన గీతలయందు
కర్మరహస్యముల్ గాంచు కుమార
నేర్చినవానిని నేరువు మీర
దృఢ ధైర్యమున ఆచరింపగవలయు

ఇది పల్నాటి వీరచరిత్రలో బాలచంద్రుని తల్లి, అతనికి శౌర్యం నూరిపోయడానికి భారతాది కథలను బ్రాహ్మణులను పిలిపించి వాళ్ళ చేత ఇలా జానపద బాణీలో వినిపించిన గేయం.

Keywords: palnATi veera charitra lO gEya rachana, dwipada rachana, jAnapada bANI sAhityam, jAnapada gEyAlu, jAnapada sAhityam, bAlachandruDu, Sauryam



PDF created with pdfFactory trial version www.pdffactory.com